**బతుకమ్మ పండగ ప్రశస్తమే చెబుతుంది....**

తన పిల్లలు పుట్టిన వెంటనే చనిపోతుంటే... చివరగా బతుకమ్మ

అని పేరు పెట్టడం వల్ల బ్రతికింది అని ఈ పండగ ప్రశస్తము గురించి చెబుతుంటారు..

అదే విధంగా... ఎవరైనా చనిపోతె మనం దినాలు(పదకొండు రోజుల)

కార్యక్రమం రోజు ఎందుకు జరుపుకొంటాం... దీని వెనుక అంతర్యం గోచరించేది ఏమంటే..

కుటుంబ సభ్యులను శోకం నుండి వియోగం నుండి విముక్తి గావించి,

ముందున్న జీవితాన్ని(అమరులైన తన వాళ్ళ ఆశయాలను కొనసాగించే ధైర్యాన్ని నింపి)

దిగ్విజయంగా సాదించుకోవడం కోసం మన బందువులు, స్నేహితులు పంచే సాంత్వనం....

మనిషి ఒంటరితనంలో లేని పోని ఆలోచనలు చుట్టి ముట్టి తెలియని దిగులుకు లోనవుతాడు

కావున.. ఈ పండగ అందరూ ఒకచోట చేరి ఆట పాటల్లో గడిపడం వల్ల ఆనందం, ఆత్మవిశ్వాశం

కలుగుతుంది.

**సకల చీడ పీడల, రోగాల నుండి రక్షణకై ప్రకృతి ఆరాదన బతుకమ్మ పండగ**

సెప్టెంబర్... అక్టోబర్ మాసంలో... వర్షాల వల్ల ... తడి, చిత్తడి వల్ల వాతావరణం లో

మనుషులకు, జంతువులకు, రోగాల బారిన పడుతారు , పంట చేలకు చీడ పీడలు ప్రభలుతాయి

అందువల్ల ఈ రోగాలనుండి, చీడ పీడల నుండి కాపాడమని ప్రకృతిని ఆరాదించే పండగే..

బతుకమ్మ అని అర్ధం చేసుకోవాలి..

ఎవరో జరపడం వల్ల వారికి పేరు వస్తుందనే ఒకే ఒక్క కారణం వల్ల అసలు పండగే

కనుక తెలంగాణాకు పట్టే చీడ పీడలను పారద్రోల డానికే మనం బతుకమ్మ పండుగను

జరుపుకొంటున్నామని గుర్తుంచుకోవాలి....

అసతోమా సత్ గమయ

తమసోమా జ్యోతిర్ గమయ

మృత్యోర్మా అమృతంగమయ...